# నాకు న్యాయం చేయాలి...



**ఇల్లందు, జూన్ 26, ప్రజా జ్యోతి:** తన భర్త విషయంలో తనకు జరిగిన అన్యాయంపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు దుబ్బాక శ్రావ్య కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త తల్లిదండ్రుల పట్ల అమర్యాదగా మాట్లాడడని సీఐపై ఫిర్యాదు చేస్తే హుటాహుటిన సిఐని సస్పెండ్ చేయడం జరిగిందని, తమ విషయంలో ఫిర్యాదు చేసి వారం గడుస్తున్న ఎందుకు న్యాయం

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 27 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

2 లో..

### పాఠశాలల్లో...

# కుక్కల దండయాత్ర

**చిన్నారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళన**

- **అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

భద్రాచలం పట్టణంలోని పలు పాఠశాలల్లో వీధి కుక్కల బెడద తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేవలం వీధుల్లోనే కాకుండా, పాఠశాల ప్రాంగణాల్లోకి సైతం కుక్కలు గుంపులు గుంపులుగా చొరబడి తిష్ట వేసి విద్యార్థులపై దాడులు చేసి గాయపర్చిన సంఘటనలు ఉన్నాయి దింతో విద్యార్థుల భద్రతకు పెను సవాలుగా మారింది. పిల్లలు పాఠశాలలకు రావాలంటే బయపడి మేము పాఠ శాలలకు వెళ్ళాము అంటూ ఇంట్లోనే ఉండిపోతు న్నారు . పాఠశాలలకు వెళ్లే చిన్నా రులు భయంతో వణికిపోతున్నారు. ఉదయం పూట స్కూల్ కి వెళ్లేటప్పుడు, సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు కుక్కలు వెంటపడటం, బెద రగొట్టడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

### ఎరువులు, యూరియాపై

# అధికారుల నజర్

- **ఎరువులు బ్లాక్ చేయవద్దు**
- **యూరియా కొరత సృష్టించవద్దు**
- **ఎరువులను అధిక రెట్లకు అమ్మవద్దు**
- **మండల రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **ఎరువుల డీలర్లకు సూచనలు చేసిన వ్యవసాయ శాఖాధికారులు**

**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** అరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులు యూరియా, ఎరువుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఆయా డీలర్లు మొదట ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. అదేకాకుండా ఎరువులు, యూరియాను రైతులకు అధిక ధరలకు అమ్మడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇలాంటి ఘటనలపై ముందస్తుగా వ్యవసాయ శాఖాధికారులు ఎరువుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి

మిగతా 2 లో...



### ఎన్ ఫోర్స్ మెంట్ తనిఖీల్లో 21 కేజీల

# గంజాయి పట్టివేత

- **ఆరుగురిపై కేసు నమోదు**
- **హైదరాబాదుకు చెందిన ముగ్గురు పరారీ**
- **టయోటా ఫార్చునర్ వాహనం సీజ్**




**మణుగూరు, జూన్ 26, ప్రజాజ్యోతి:** ఎన్ఫోర్స్మెంట్ తనిఖీల్లో 21 కేజీల ఎండు గంజాయిని గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్

మిగతా 2 లో...

### సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

# ఏసీబీ సోదాలు

- **లావాదేవీలు సక్రమంగా నిర్వహించలేదు**
- **ప్రైవేటు వ్యక్తులను గుర్తింపు**
- **ఫోన్ పే ల ద్వారా నగదు బదిలీ గుర్తింపు**
- **ఏసీబీ డిఎస్పి రమేష్**



**బూర్గంపహాడ్, జూన్ 26 (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

2 లో...

## నాకు న్యాయం చేయాలి...

(మొదటి పేజీ తరువాయి...)

చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలను కనడమే నా తల్లిదండ్రులు చేసిన తప్పా అని, పెంచి పెద్ద చేసి ఉన్నత చదువులు చదివించారని, ఎన్నారై సంబంధం అయితే తన బిడ్డ ఆనందంగా ఉంటుందని తన భర్త విషయంలో నమ్మి మోసపోయారని ఆరోపించారు. 2023 అక్టోబర్ 8వ తేదీన ఇల్లెందు మండలం లలితాపురం కు చెందిన పెండ్లి నవీన్ కుమార్ రెడ్డితో వివాహం జరిగిందని, వివాహం జరిగిన రెండు నెలలకు అమెరికాకు కాపురానికి తీసుకువెళ్లాడని, తిరిగి రెండు నెలల తర్వాత హోమ్ సిక్ కోసం ఇండియాకు పంపించినట్లు పేర్కొన్నారు. మరల తిరిగి అమెరికాకు వెళ్లాలని, 2024 అక్టోబర్ లో వీసా స్టాంపింగ్ ఉందని ముందుగా తనను ఇండియాకు పంపించాడని, 15రోజుల తర్వాత రిటర్న్ టికెట్స్ తో పాటు వీసాను క్యాన్సిల్ చేయించాడని పేర్కొన్నారు. అప్పటినుంచి తన మెసేజ్ లు, ఫోన్ లకు రెస్పాండ్ కాలేదన్నారు. అంతేకాకుండా తనకు చెప్పకుండా వైద్యశాలకు తీసుకెళ్లి టెస్టులు చేయించారని, టెస్టుల్లో సైతం ఎటువంటి లోటుపాట్లు లేవని స్వయంగా తమ అత్తమామల ముందు వైద్యురాలు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. వైద్యురాలు తన భర్తను సైతం టెస్టులు చేయించుకోవాలని సూచించినప్పటికీ తన భర్త తనలో ఎటువంటి లోపాలు లేవని తాను ఫిట్ గా ఉన్నట్లు మాట్లాడారని తెలిపారు. ఈ నెల 19వ తేదీన ఇల్లెందు పోలీస్ స్టేషన్ కు రావడంతో పోలీసులు తన అత్తమామలను పిలిపించి మాట్లాడారని, షీ టీం లతో కౌన్సిలింగ్ ఇప్పిచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఈనెల 25వ తేదీ బుధవారం వారి కుమారుడితో రావాలని వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. తాము 25వ తేదీన స్టేషన్ కు వచ్చిన నేపథ్యంలో తన భర్త ఫిర్యాదు మేరకు సీఐను సస్పెండ్ చేసినట్లు స్టేషన్ లో మాట్లాడుకుంటుంటే తెలిసిందన్నారు. తనకు న్యాయం చేయాలని ఐజి, డీజీపీ, సీఎంలను సైతం కలుస్తామన్నారు.

## ఎన్ఫోర్స్మెంట్ తనిఖీల్లో 21 కేజీల ఎండు గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

తిరుపతి ఆదేశాల మేరకు మణుగూరు శివారులోని రథంగుట అర్బన్ పార్కు వద్ద వాహనా తనిఖీలు నిర్వహిస్తుండగా ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ పట్టుకున్నారు. మణుగూరు శివారులోని రథంగుట అర్బన్ పార్కు వద్ద వాహనా తనిఖీలు చేస్తుండగా టయోటా ఫార్చునరి అతి వేగంగా రావడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా ఆ వాహనంలో 21.5 కేజీల ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించామన్నారు. ఈ ఘటనలో 21.5 కేజీల ఎండు గంజాయిన, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పెరవంచ గ్రామానికి చెందిన తానంకి ప్రవీణ్, కోట హరీష్, యశ్వంత్ కుమార్ గంజాయి మత్తుకు అలవాటు పడి ఒక ముఠాగా ఏర్పడ్డారని తెలిపారు. వీరిలో షేక్ సమీర్, సయ్యద్ అబూబుకర్, షేక్ ఫైసల్ అను ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. ఒరిస్సాలోని మల్కాన్ రిగి నుంచి హైదరాబాద్ కు ఎండు గంజాయి తరలిస్తున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వాహన తనిఖీల్లో పట్టుబడ్డారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు సంబంధించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 తెలపగలరు. సమాచారాన్ని అందించిన వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక సిఐ రాజిరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, సుధీర్, వెంకటేష్, హనుమంతరావు, హరీష్, ఉపేందర్, వీరబాబు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి...)

గురువారం మధ్యాహ్నం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డిఎస్పి వై రమేష్ తన సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. సోదాలు అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ సోదాలలో డాక్యుమెంట్లకు సంబంధించి లావాదేవీలు సక్రమంగా నిర్వహించడం లేదని గుర్తించామన్నారు. పలువురు ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. ఫోన్ పే ల ద్వారా నగదు బదిలీ అయినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఏసీబీ ఏ విధంగా స్పందిస్తుందో మీరు చూస్తూనే ఉన్నారని ఎవరైనా చట్టబద్ధంగా చేసే పనులలో ప్రభుత్వ అధికారులు లంచం అడిగిన తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి సమాచారం అందించాలని కోరారు. తమకు సమాచారం అందించటం ద్వారా తమ పని పూర్తి కాదేమో అనే అపోహ వద్దని మీ పని చట్టబద్ధంగా ఉంటే ఆ పని పూర్తి చేయిస్తామని అన్నారు.

# పాఠశాలల్లో కుక్కల దండయాత్ర



**భద్రాచలం ,జూన్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని పలు పాఠశాలల్లో వీధి కుక్కల బెడద తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేవలం వీధుల్లోనే కాకుండా, పాఠశాల ప్రాంగణాల్లోకి సైతం కుక్కలు గుంపులు గుంపులుగా చొరబడి తిష్ట వేసి విద్యార్థులపై దాడులు చేసి గాయపర్చిన సంఘటనలు ఉన్నాయి దింతో విద్యార్థుల భద్రతకు పెను సవాలుగా మారింది.పిల్లలు పాఠశాలలకు రావాలంటే బయపడి మేము పాఠశాలలకు వెళ్ళాము అంటూ ఇంట్లోనే ఉండిపోతున్నారు . పాఠశాలలకు వెళ్లే చిన్నారులు భయంతో వణికిపోతున్నారు.ఉదయం పూట స్కూల్ కి వెళ్లేటప్పుడు, సాయంత్రం తిరిగి వచ్చేటప్పుడు కుక్కలు వెంటపడటం, బెదరగొట్టడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కొన్నిచోట్ల కుక్కలు వెంటపడటంతో పిల్లలు కిందపడి స్వల్ప గాయాలపాలైన సంఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. తరగతి గదుల సమీపంలో, ఆట స్థలాల్లో కుక్కలు తిష్ట వేయడంతో పిల్లలు ఆడుకోవడానికి కూడా భయపడుతున్నారు.ఈ సమస్యపై పాఠశాలల ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పలుమార్లు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్పందన కరువైందని తెలుస్తోంది. తమ ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యం వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పందించి పాఠశాలల నుంచి కుక్కలను తొలగించి, వాటిని నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వేడుకుంటున్నారు. తమ పిల్లలకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## పంచాయతీ రేటు కంటే అధిక మొత్తంలో ఆశీలు వసూలు

- ఈవో కి ఫిర్యాదు చేసిన.. యూత్ కాంగ్రెస్ నాయకులు



**భద్రాచలం టౌన్, జూన్ 26(ప్రజాజ్యోతి)** భద్రాచలం శ్రీ సీతరామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు వద్ద నుంచి పంచాయతీ నిర్ణయించిన రేటు కంటే ఎక్కువ మొత్తంలో ఆశీలు వసూలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరేల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం భద్రాచలం గ్రామ పంచాయతీ ఈవో కి ఆశీలు నిర్వాహకులపై ఫిర్యాదు చేశారు. భక్తులు చిన్న కారులు, ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర 50/-రూ వసూలు చేయవలసి ఉండగా, 100/- రూపాయలు వసూలు చేస్తున్నారని, భక్తులు ఎందుకు ఇలా వసూలు చేస్తున్నారు అంటే వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని,భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీలు నిర్వాహకులపై త్వరితగతన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ వో కి ఫిర్యాదు చేశారు.

## డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలాలి



**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జెబిఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత కోరారు. గురువారం పాఠశాలలో మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాల వల్ల ఎంతో మంది వారు బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ వహిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులు, యూరియాపై అధికారుల నజర్



(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించవద్దని సూచించినట్లు సమాచారం. రైతుల వద్ద నుంచి ఎరువులు, యూరియా అధిక రేట్లకు అమ్మవద్దని కోరారు. ప్రస్తుతానికి మండలంలో యూరియా ఎలాంటి కొరత లేదని, కావాలని ఎవరైనా కొరత సృష్టించి ప్రభుత్వానికి తప్పుడు పేరు తీసుకు రావాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. యూరియాను ముందుగా మండలంలో ఉన్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏ మండలానికి కావలసిన ఎరువులు ఆ మండలానికి వస్తాయని, బయట మార్కెట్లో అమ్ముకోవడం వల్ల ఈ మండల రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని గట్టిగా చెప్పినట్టు సమాచారం. మండలంలోని హోల్ సేల్ వ్యాపారస్తులు సైతం మండల వ్యాపారులకు ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారని తెలుస్తుంది.

### అనుమతులు లేని మిక్సీంగ్ ఎరువుల కట్టల హావా

ప్రధానంగా మార్కెట్ లో అనుమతులు లేని మిక్సీంగ్ ఎరువులు కట్టల హావా కొనసాగుతుంది. అసలు మిక్సీంగ్ ఎరువులు కట్టలకు ఎలాంటి అనుమతులు ఉండవని జోరుగా ప్రచారం జరుగుతుంది. వీటిని వాడడం వల్ల రైతులు నష్టపోవడం జరుగుతుందని తెలుస్తుంది. మిక్సీంగ్ ఎరువులు కట్టలలో ఎలాంటి నాణ్యత ఉండవని సమాచారం. అనుమతులు లేని మిక్సీంగ్ ఎరువులు కట్టల వ్యాపారంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా మిక్సీంగ్ ఎరువులు కట్టలను విక్రయాలు జరిపే వారిని గుర్తించి వాటి వల్ల జరిగే వాస్తవ పరిస్థితులను తెలియజేసి అమ్మకాలకు చెక్ పెట్టాలని రైతులు కోరుతున్నారు. మిక్సీంగ్ ఎరువులు కట్టలను గత ఏడాది కాలంలో గ్రామాలలో జోరుగా అమ్మకాలు జరిగాయని తెలుస్తుంది.

### బ్రోకర్ల కబంధహస్తాల్లో ఎరువుల మందు కట్టలు

మార్కెట్ లో ఎరువుల మందు కట్టలు కొంతమంది బ్రోకర్ల కబంధ హస్తాల్లో కొనసాగుతున్నట్లు పక్కా సమాచారం. ఎరువుల మందుల కట్టలకు సదరు బ్రోకర్ చెప్పిందే శాసనం అన్న చందంగా ఎంత చెబితే అంత రేటు ఫైనల్ కావాల్సిందేనని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇలాంటి వారిపై వ్యవసాయ శాఖాధికారులు దృష్టిసారించి వారి ఆగడాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

## గంజాయి, మద్యానికి బానిసలుగా
# భద్రాద్రి యువకులు

- పట్టీ పట్టనట్లు ఎక్సైజ్, పోలీస్ శాఖలు
- గంజాయి మత్తులో యువత



**భద్రాచలం టౌన్, జూన్ 26 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలో రోజురోజుకు యువత విద్యార్థులు గంజాయ్, మద్యానికి బానిసలుగా మారుతున్నారు. పట్టణంలో గంజాయి ముఠా గుట్టుచప్పుడు కాకుండా విద్యార్థులు, యువత ను టార్గెట్ చేసి విక్రయాలు చేస్తుంది. యువత గంజాయి, మద్యం మత్తులో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఏదో ఒక విధంగా డబ్బు సంపాదించి గంజాయి, మద్యం కొనుగోలు చేసి ఆ మత్తులో జోగుతున్నారు. పట్టణంలోని అన్ని కాలనీలో ఈ గంజాయి మాఫియా విద్యార్థులు, యువతను టార్గెట్ చేసి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖాధికారులు పట్టణంలో నిఘా పెంచడంలో విఫలమయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వీరి అడ్డలు ఊరి చివర నిర్మానుష్య ప్రాంతాలు, మామిడి తోటలు, ఖాళీ స్థలాలు ఇలా ఎక్కడపడితే అక్కడ గంజాయి అమ్ముతు న్న ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులుచర్యలు తీసుకోవటం లేదు. యువత జీవితాలతో ఆటలాడే ఇలాంటి డ్రగ్స్ మాఫియాను అరికట్ట డంలో పూర్తిగా చేతులెత్తేశారు. ఒకపక్క రాష్ట్రస్థాయి అధికారులు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తే కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరిస్తున్న స్థానిక అధికారులు మాత్రం స్థానికంగా ఎలాంటి నిఘా పెట్ట డం లేదు. ఎంతవరకు భారీ స్థాయిలో అక్రమ గంజాయి తరలింపులోనే దృష్టి పెడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీస్ శాఖాధికారులు భద్రా చలం పట్టణంలో నిఘా పెంచి, యువత పెడ దోవ పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్




**భద్రాచలం ,జూన్ 26,ప్రజాజ్యోతి :** యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు . గురువారం మాదక దవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్పీ ఛాంబర్ లో అవగాహన వాల్ పోస్టర్ లను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు . ప్రజలు కూడా మారక ద్రవ్యాలు అక్రమ అమ్మకం, కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఐలు శ్యామ్ ప్రసాద్ ,స్వప్న, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి,షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి



**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ సూచించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య ల సహకారంతో ఇల్లందు పట్టణ ప్రాంతం ఎంతో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని సూచించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య చేస్తున్న కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియపరచే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యండి యాకూబ్, సలీమ్, సాతెళ్ల గిరి, చనుమల రామకృష్ణ, మలిపెద్ది కమలాకర్, రత్తారపు మల్లేశ్వరి, మేకల శ్యామ్ మాదిగ, నేలమర్రి నాగరాజు, కొండూరు నగేష్, రవి, బిల్లకంటి పద్మ, తుపాకుల సైదులు, గాజుల దామోదర్, ఊటుకూరు చిరంజీవి, మేకల శ్రీను, చీమల కృష్ణ, చింతలచెరువు వేణు, నీలం సునీల్, సంతోష్, ఆవునూరి గణేష్, బొజ్జ రాణి, కొండపల్లి సంపత్, చేకూరి సత్యనారాయణ, మధు, పోటు వెంకన్న, శీలం నగేష్, చాంద్ పాషా, బోశాల దుర్గారావు, బొబ్బిలి విద్యాసాగర్, ఆఫిత్, తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం

- డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి
- పట్టణ ఎస్సై స్వప్న,డాక్టర్ అక్కినేని లోకేష్




**భద్రాచలం ,జూన్ 26,ప్రజాజ్యోతి :** మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకమని,డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని పట్టణ ఎస్సై స్వప్న,డాక్టర్ అక్కినేని లోకేష్ లు అన్నారు . భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు . అనంతరం పట్టణ ఎస్సై స్వప్న, శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇటీవల కాలంగా యువత వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు క్రమశిక్షణ విద్యార్థుల అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు భూక్యా మాన్ సింగ్ ,సోమేశ్ ,సంపత్ కుమార్ ,పద్మావతి, స్వరూప ,మహాలక్ష్మి ,ఆనంద్ బాబు ,శ్రీనివాస రావు ,రత్నం ,గరుడాచలం, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి, ట్రస్ట్ సభ్యులు బూరం .నవీన్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## యాంటి డ్రగ్స్ అవగాహన ర్యాలీ








**పాల్వంచ (టౌన్ ), జూన్ 26(ప్రజాజ్యోతి ):** పాల్వంచలో గురువారం పలు కళాశాలల విద్యార్థులలో యాంటీ డ్రగ్స్ (మాదకద్రవ్యాల నిరోధం ). అవగాహన ర్యాలీ జసరిగింది. డీఎస్పీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగ పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతు, మాదాక ద్రవ్యా ల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో,సీఐ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ఎంపికలు



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 26, ప్రజా జ్యోతి:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన నాలుగో తరగతి స్పోర్ట్స్ స్కూల్ జిల్లాస్థాయి ఎంపికలు ఘనంగా ముగిశాయి, ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ జులై 2వ తేదీ నుండి జరిగే రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు జిల్లాస్థాయి





క్రీడాకారుల ఎంపిక సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ మండలాల నుండి124 మంది క్రీడాకారుల విద్యార్థులు పాల్గొనగా వీరికి తొమ్మిది రకాల బాటరీ టిప్స్ ను నిర్వహించి జిల్లా నుండి 10 మంది బాలికలను, 10 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగిందన్నారు, వీరిని జూలై రెండవ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి క్రీడ ఎంపిక కు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు, రాష్ట్రస్థాయిలో పాల్గొన్న తర్వాత అర్హత సాధించిన వారిని తెలంగాణ స్టేట్ లో ఉన్న మూడు రీజినల్ స్పోర్ట్స్ స్కూల్స్ అయినా హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ నందు అడ్మిషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు, డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీల లో 22 మంది పిడి, పీఈటీలు పాల్గొనగా క్రీడల కార్యాలయం నుండి తిరుమలరావు, లక్ష్మణులు ఈ ఎంపికలను పర్యవేక్షించారు.

## మాదక ద్రవ్యాలతో యువత జీవితాలను అంధకారం



**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాలతో యువత జీవితాలను అంధకారం చేసుకోవద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు. గురువారం డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఈ మాదక ద్రవ్యాల మహమ్మారిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాం ప్రసాద్, ఇల్లందు ఎస్సైలు భూక్య సూర్య, శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకే ఎమర్జెన్సీని తీసుకొచ్చారు

**ఇల్లెందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** 1975లో అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఇచ్చిన తీర్పుతో ప్రధానమంత్రి పదవిని కాపాడుకునేందుకు ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ ఎమర్జెన్సీని తీసుకొచ్చిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అలిజాపూర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఇల్లెందులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థలను చేతిలో పెట్టుకొని దేశంలోని అన్ని వ్యవస్థలను ఇందిరాగాంధీ తన పరిపాలనతో అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు.



1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన తీరుపట్ల దేశ ప్రజానీకం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన దినంగా భావిస్తున్నట్లు తెలిపారు. జన సంఘం నాయకుడు అటల్ బిహారి వాజపేయ్, ఎల్కే అద్వానీ, మురళి మనోహర్ జోషి లాంటి సోషలిస్ట్ నాయకులను సైతం 23 నెలలు జైల్ లో నిర్బంధించి ఇందిరాగాంధీ తన కక్ష సాధింపు చర్యను తీర్చుకున్నారని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జూన్ 25వ తేదీన రాజ్యాంగ హత్యా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సేనాపతి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రనాయక్, శ్రీను నాయక్, విమల్ కుమార్, సునీత, ఇల్లెందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, ఇల్లందు మండల, టేకులపల్లి అధ్యక్షులు బట్టు రమేష్, శంభు నాయక్, ఇతర మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ చంద్రబాను




**టేకులపల్లి, జూన్26, ప్రజాజ్యోతి:** జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇల్లందు డీఎస్పీ చంద్ర భాను ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గంజాయి,కొకైన్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు బానిసైతే యువత జీవితాలు నాశనం అవుతాయని వెల్లడించారు. యువత భవిష్యత్తుని అంధకారం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో నడవాలన్నారు. షెడ్ కొట్టాలలో మత్తుపదార్థాల వాడటం వల్ల కలిగే దుష్పరిణామానలలు ప్రజలకు వివరించారు. నేటి సమాజంలో మహిళలు,చిన్నపిల్లలపై జరిగే ఆకృత్యాలు వాటి నివారణ కోసం ప్ర భుత్వం రూపొందించిన దిశ చట్టం, రక్షణ చర్యలపై విద్యార్థులకు వివరించారు.మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడుతారని అన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్టేషన్లో సమాచారం అందించాలన్నారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తటిపాముల సురేష్,ఎస్సై ఎ. రాజేందర్, జిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాస రావు,విద్యార్థిని, విద్యార్థులు,కానిస్టేబుల్స్ రమణ, నవీన్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి.

- పార్టీ శ్రేణులకు జిల్లా సిపిఐ నాయకులు జి.రాంచందర్



**టేకులపల్లి, జూన్ 26, ప్రజాజ్యోతి:** భారతదేశంలో మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సీపీఐ శ్రేణులు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా సిపిఐ నాయకులు జి.రాంచందర్ పిలుపు ఇచ్చారు.గురువారం మండలంలోని గోలియా తండా పంచాయతీ, వాగోడ్డు తండా, తడికలపూడి పంచాయతీ లక్ష్మీపురం,పాత తలకలపూడి. తావూరియ తండా, రోళ్ళపాడు గ్రామపంచాయతీ లోని బిలియా తండా,రుక్మ తండా గ్రామాలలో గ్రామ శాఖ మహాసభలు జరిగాయి.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు గుగులోత్ రాంచందర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక, కర్షక,పేద,బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దోపిడీ లేని వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా పని చేస్తుందని అన్నారు.దేశ రాజకీయ వ్యవస్థలో ప్రజల కోసం పనిచేసే పార్టీగా సీపీఐ కీర్తించబడుతుందని,దేశం కోసం,దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని కొనియాడారు.దేశంలో పాలకులు ఎందరు మారినా ఒక్క ప్రజల పక్షాన నిలిచే పార్టీగా సీపీఐ కి పేరుందని, అలాంటి పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం శ్రేణులంతా పట్టుదలతో కృషి చేయాలని జి.రాంచందర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిటీ వాగోడ్డు తండా శాఖ కార్యదర్శిగా గుగులోతు శ్రీను,సహాయ కార్యదర్శిగా గూగులోతు నరేష్,బిలియా తండ,రుక్మతండకు భూక్య బాలాజీ,భూక్య ప్రసాద్,తడికలపూడి ఉమ్మడి పంచాయతీ కార్యదర్శి గా వాసం భద్రయ్య,సహాయ కార్యదర్శి జయమ్మ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల కార్యవర్గ సభ్యులు ఐతా శ్రీరాములు,కిర్లపూడి సుందర్ పాల్,నరేందర్,నరేష్, మోహన్,సక్రు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాచాటాలి.

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి...
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



**ములకలపల్లి, జూన్ 26, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపించుకోవాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మండలంలోని సూరంపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరం పూడి అప్పారావు సోదరుడు రమేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గురువారం అశ్వా రావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సూరంపాలెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అబద్దపు హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. హామీలను అమలు కాకపోవడం వలన ప్రతి కుటుంబం ఎంత నష్టపోయిందో ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం పని చేసిన కార్యకర్తలు, పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, నాయకులు కొండ్రు సుందర్రావు, భారత రాంబాబు, మాజీ సర్పంచులు వాడే నాగరాజు, బైటి రాజేష్, తాటి ప్రవీణ్, కుంజా వెంకటేష్, వాడే నరసయ్య, సాయన్ని సుబ్బారావు, ఏసుపాక వెంకటేశ్వర్లు, తానం కృష్ణ, తాటి రవి, ఊకె అశోక్, బొర్రా సుధాకర్, ఆదిమూలం యాదగిరి, సున్న నవీన్, వీరమల్ల చందు, కొట్టే శేషు, సిద్దెల వెంకటేష్, అనుమాల వెంకటేశ్వరరావు, జక్క రామారావు, కొండ్రు శ్రీను, కొరసా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# చాక్లెట్ రూపంలో చీకటి భయం... డ్రగ్స్ నుంచి పిల్లలను కాపాడాలి: సఖి రమాదేవి.




**లక్ష్మీదేవిపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ & వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఈ మధ్యకాలంలో డ్రగ్స్ ముప్పు పసిపిల్లల దాకా చేరింది. చాక్లెట్ల రూపంలో చిన్నారులకు మదకద్రవ్యాలు అలవాటు చేస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతీ పిల్లలపై కష్టపడి శ్రద్ధ చూపితేనే ఈ ముప్పు నుంచి వారిని రక్షించవచ్చు" అని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బాధితులను గుర్తించిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. బాధితులకు రిహాబిలిటేషన్ కేంద్రాల్లో ఉచితంగా చికిత్సలు అందుతున్నాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వారికి తిరిగి సామాన్య జీవితాన్ని అందించేందుకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. "డ్రగ్స్ రహిత భారతదేశం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ తులసి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్, జూన్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామి వారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య బలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**బూర్గంపహాడ్,జూన్ 26(ప్రజా జ్యోతి):** ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సారపాక గ్రామంలోని బ్రిలియంట్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపాడు ఎస్ఐ నాగ బిక్షం పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి విద్యార్థులు ,యువత ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండ కోరారు. మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాలకు బానిసైన బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని కోరారు.ముఖ్యంగా సమాజంలో మాదకద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. డ్రగ్స్‌కు, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా విద్యార్థులు యువత ప్రజలు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కళాశాల చైర్మన్ డైరెక్టర్ డాక్టర్ బివిఎన్ఆర్ , కళాశాల అధ్యాపకులు కార్తీక్ , వరప్రసాద్, నరేష్, లక్ష్మీనారాయణ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి, బూరం నవీన్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆలయ హుండీ ఆదాయం రూ.1.97కోట్లు



**భద్రాచలం, జూన్ 26, ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,97,79,049 వచ్చినట్లు ఆలయ ఈవో రమాదేవి గురువారం తెలిపారు. గురువారం ఆలయ హుండీని తెరిచి అధికారులు, సిబ్బంది లెక్కించగా రూ.1,97,79,049 నగదు, యూఎస్ డాలర్లు 1689, థాయిలాండ్ బాట్స్ 580, సింగపూర్ డాలర్స్ 50, మలేషియా రింగెట్స్ 20, నేపాల్ రూపీస్ 10, ఐర్లాండ్ పౌండ్స్ 15, ఇంగ్లాండ్ పౌండ్స్ 15, వైతం డాంగ్స్ 5000, 65 గ్రాముల బంగారం, వెండి 1500 గ్రాములు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది పోలీసు భద్రత నడుమ హుండీ ఆదాయం లెక్కించారు. గత నెలలో 6వ తేదీన హుండీని తెరవగా ప్రస్తుతం మరోసారి తెరిచిన హుండీ ఆదాయం పైన పేర్కొన్న విధంగా వచ్చిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోఘం

- ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్





**భద్రాచలం ,జూన్ 26,ప్రజాజ్యోతి :** భద్రాద్రి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. బుధవారం హైదరాబాద్ లోని నాంపల్లి లో జరిగిన సమావేశంలో కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు. జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ.గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడంలో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. , భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ ,పద్మావతి ,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్ బాబు ,బాలకృష్ణ ,శ్రీనివాస రావు ,రత్నం ,గరుడాచలం ,భూక్యా మాన్ సింగ్ ,లక్ష్మి ప్రసన్న, హేమలత ,సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠినచర్యలు : ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, జూన్ 26(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించేదిలేదని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై కొందరు యువత సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇకపై భద్రాచలం పట్టణంలో పోలీసులు అనుమానిత ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భద్రాచలం మీదుగా వివిధ ప్రాంతాల నుంచి ఎలాంటి నిషేధిత పదార్థాలు తరలివెళ్లకుండా వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నట్లు, రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగా పట్టణంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

## దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు రెండేళ్ల జైలు

**భద్రాచలం, జూన్ 26,ప్రజాజ్యోతి :** దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం తీర్పునిచ్చారు. బూర్గంపహాడ్ కు చెందిన వంగపూడి నాగమణి దుద్దుకూరి స్ట్రీట్లో నివాసం ఉంటుంది. 2021 ఏప్రిల్ 12న తన ఇంట్లో దొంగతనం జరిగిందని బూర్గంపహాడ్ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై కేసుపెట్టారు. కనుమళ్ల సందీప్ అలియాస్ సమ్మయ్య, పుట్టి నవీన కుమార్ అలియాస్ నవీన్ ఎస్సీ కాలనీ బూర్గంపహాడ్లపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో గురువారం జడ్జి శివనాయక్ పై విధంగా తీర్పును వెలువరించారు.

## బానోత్ కిషన్ నాయక్ అంతిమ యాత్ర



**పాల్వంచ(రూరల్),జూన్ 26,ప్రజా జ్యోతి :**పాండురంగాపురం తండా నందు ప్రముఖ రాజకీయ నాయకులు మాజీ డీసీసీ సభ్యులు కిషన్ నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.గురువారం అయన అంతిమ సంస్కారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.పాడే మోసి దగ్గర ఉండి దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, అంతోటి పాల్ , పాల్వంచ మండలం ప్రెసిడెంట్ నూకల రంగారావు, కృష్ణ , గణేష్, కోటి పాల్గొన్నారు

## విద్యార్థులకు ఖమ్మం యూత్ అసోసియేషన్ చేయూత



**ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అండగా ఖమ్మం యూత్ అసోసియేషన్ నిలిచింది. గురువారం స్థానిక జెబిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్ కిట్లను ఎంఈఓ ఉమాశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు అండగా ఖమ్మం యూత్ అసోసియేషన్ నిలబడడం సంతోషకరమన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రైమరీ ఎడ్యుకేషన్ అభివృద్ధి కొరకు పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణ అటెండెన్స్ పెంచేందుకు తమ సంస్థ ఇలాంటి కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేబీఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలిత, స్కూల్ అసిస్టెంట్ నాగుల్ మీరా, ఏఏపిసి చైర్మన్ కవిత, టీచర్లు సౌందర్య, ఫణి భాస్కర్, అసోసియేషన్ సభ్యులు శ్రీ తేజ, శ్రీకాంత్, అర్జున్ సింగ్, రాహుల్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు

- రైతులకు విక్రయించే వ్యవసాయ ఉత్పత్తులపై జాగ్రత్తలు తీసుకోండి
- ఎవరిని ఉపేక్షించేది లేదు.. పింగళి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్వారావుపేట

**అశ్వారావుపేట, జూన్ 26, ప్రజాజ్యోతి:** వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు, నకిలీవి అమ్మితే కఠిన చర్యలు తప్పవని, డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సిఐ నాగరాజు ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి షాపులలో గోదాములలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ






డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి రసీదులు లేకుండా రైతులకు విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం తమ దృష్టికి వస్తే వారిపై నిఘా పెడతామన్నారు. రైతులకు విక్రయించే విత్తనాలకు రసీదు కచ్చితంగా ఇవ్వాలని, అధిక లాభాలు కోసం నాసిరకం ఉత్పత్తులను ఎటువంటి రసీదులు లేకుండా అమ్ముతు రైతులను మోసం చేయొద్దన్నారు. రైతులు కూడా లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలను కొనుగోలు చేయాలని పరిచయాలు ఉన్నాయని బయట వ్యక్తుల దగ్గర విత్తనాలను తీసుకోవద్దన్నారు. గ్రామాలలో ఎవరైనా ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ అఖిల వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి గేదెల మృతికి కారకులైన ఇద్దరు వేటగాళ్లు అరెస్టు



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, ప్రజా జ్యోతి:** విద్యుత్ తీగలను అమర్చి 8 పాడి గేదెలను హతమార్చిన ఇద్దరు వేటగాళ్లను అన్నపురెడ్డి పోలీసులు అరెస్టు చేశారు, ఇందుకు సంబంధించిన వివరాలు గురువారం అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ సిహెచ్ చంద్రశేఖర్ నిందితులను హాజరపరిచి



వివరాలను వెల్లడించారు, అన్నపురెడ్డిపల్లి మండలం వెంకటాపురం గ్రామస్తులకు చెందిన ఎనిమిది పాడి గేదలు మేత కోసం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోకి వెళ్ళగా అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామానికి చెందిన తాటి నాగేంద్రబాబు, తాటి నాగరాజు లు అడవి ప్రాంతంలో వన్య మృగాలను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగలకు అటుగా వెళ్లిన ఎనిమిది పాడి గేదలు విద్యుదాఘాతనికి గురై మృతి చెందాయి, దీంతో వెంకటాపురం గ్రామానికి చెందిన గేదెల యజమాని మురళి స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 16న ఫిర్యాదు చేశారు, ఏ మేరకు కొత్తగూడెం డిఎస్పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో అన్నపురెడ్డిపల్లి ఎస్సై విచారణ చేపట్టి పాడి గేదెల మృతికి కారకులైన నాగరాజు, నాగేంద్రబాబులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడంతో పాటు వన్యమృగాలను వేటాడేందుకు వారి వద్ద ఉన్న నాలుగు కేజీల ఇనుప బైండింగ్ వైర్ ను కటింగ్ ప్లేయర్ , 20 ఎదురు కర్రలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను కోర్టుకు హాజర పరచనున్నట్లు వెల్లడించారు, అదేవిధంగా అటవీ ప్రాంతాలలో జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగల అమర్చడం వలన పశువులకు వన్య మృగాలకు , మనుషులకు ఎంతో ప్రమాదకరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు

## మందుబాబులకు "అడ్డగా" మండల విద్యాశాఖ కార్యాలయం




**భద్రాచలం,జూన్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం మందుబాబులకు అడ్డాగా మారిందనే వార్త స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. విద్యా పరిపాలనకు కేటాయించబడిన ఈ ప్రాంగణం దుర్వినియోగం అవుతోందని స్థానికులు, పట్టణ ప్రముఖులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనివేళలు ముగిసిన తర్వాత, ముఖ్యంగా రాత్రి సమయాలలో, ఈ కార్యాలయాన్ని మద్యం సేవించే వ్యక్తులు తరచుగా ఉపయోగిస్తున్నారని, ఇది వారికి "అడ్డా"గా మారిందని పలువురు వాపోతున్నారు. ప్రతి రోజు విధుల్లో భాగంగా మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చే ఉద్యోగులకు ఖాళీ సీసాలు దర్శనం ఇస్తున్నాయి దింతో ఏమి చేయాలో అర్ధం కాక సిబ్బందే ఖాళీ సీసాలను తీసి పడేస్తున్నారు . పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి అటుగా రోజు పెట్రోలింగ్ చేపట్టి మందు బాబుల ఆగడాలను అరికట్టి సమస్యను పరిష్కరించి, మండల విద్యాశాఖ కార్యాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.